# పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం

# పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయము

సాధారణ వ్యవసాయములో పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించి వ్యవసాయ దిగుబడులు తగ్గకుండా సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ పథకము యొక్క ప్రధాన లక్ష్యం.

ప్రధాన పంటలకు కావలసిన పెట్టుబడులను అంతర పంటల ద్వారా అందించడం వలన ఈ పద్ధతిని పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం అంటారు.



ఈ పద్ధతిలో బీజామృతంతో విత్తన శుద్ధి, భూసారాన్ని పెంపొందించడానికి మరియు భూమిలో సూక్ష్మజీవుల అభివృద్ధి చేయడానికి ఘన మరియు ద్రవ జీవామృతాలను ఉపయోగించుట, ఆరు తడి పంటలలో ఆఛ్ఛాదన (మల్చింగ్) పాటించడం ద్వారా, సాగు నీటి సంరక్షణ సాధించడం, వాప్సాను ప్రోత్సహించడం వంటి ప్రధానమైన అంశాలు. సస్యరక్షణకు పొలాలలో దొరికే కలుపు మొక్కలు మరియు చెట్ల ఆకుల నుండి తయారు చేసిన కషాయాలను వినియోగించడం తద్వారా ఆరోగ్యవంతమైన పంటలు పండించడం ఈ పద్ధతిలో మరో ప్రధానమైన అంశము.

## లక్ష్యాలు

- రాష్ట్రంలోని 3000 గ్రామాల్లోని, చిన్న, సన్నకారు రైతులు మరియు భూమిలేని పేద రైతుల జీవనోపాధిని మెరుగుపరుచుట
- రాష్ట్రంలోని రైతులకు, వ్యవసాయం నుండి లాభదాయకమైన జీవనోపాధి మరియు అనుబంధ రంగాల నుండి ఆదాయం చేకూర్చుట
- రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పూర్తిగా తగ్గించటం ద్వారా మానవాళి ఆరోగ్యాన్ని కాపాడుట
- ఆవుపేడ, ఆవు పంచకం మరియు కాషాయాలను ఉపయోగించి భూమి యొక్క జీవద్రవ్యాన్ని మరియు సూక్ష్మజీవులను పెంపొందించుట ద్వారా భూ, భౌతిక స్థితిలో మార్పు వచ్చి మొక్కల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం నిర్వహణలో ఒక సమగ్ర వ్యూహం అభివృద్ధి చేసింది. మొదటి దశలో 13 జిల్లాల్లో, 1500 గ్రామాల్లోని 5,00,000 రైతులు మరియు రెండవ దశలో 268 క్లస్టర్లలో సహజ/ప్రకృతి వ్యవసాయం పాటించేలా చేయడం జరుగుతుంది.
- ఈ ప్రాజెక్ట్ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్కేవివై-రఫ్తార్) పథకం మరియు పరంపరాగత్ కృషి వికాస యోజన(పి.కె.వి.వై) నిధులతో అమలౌతుంది.

## పథక లక్ష్యాలు

- వాతావరణ అనుకూల " పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం" (ZBNF) విధానం
- అనుభవజ్ఞులైన రైతుల ద్వారా యితర రైతులకు శిక్షణ
- ప్రకృతి వ్యవసాయ వీడియోల ప్రదర్శన ద్వారా మరియు ఐసిటి ద్వారా వివిధ పద్ధతులను రైతులకు తెలియచేయటం
- క్షేత్ర స్థాయి సిబ్బందికి మొబైల్ ఫోనులు అందించి తద్వారా జీయో టాగింగ్, రియల్ టైం డేటా, పర్యవేక్షణ ద్వారా ఎక్కువ మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపుకు మార్చుట
- పొదుపు సంఘాలు, గ్రామ సమాఖ్యలు, ఉత్పత్తి సంఘాలను సంఘటితం చేయటం వలన పొదుపు ఋణభారాన్ని తగ్గించి, సహజ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలకు దోహద పడటం.

## నిర్వహణ

- సేంద్రియ / ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తున్న ఉత్తమ రైతులను ఎంపిక చేసి శిక్షణ యివ్వడం
- క్లస్టర్‌లో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులచే యితర రైతులకు అవగాహన కల్పించడం
- ప్రతీ క్లస్లర్‌లో 1 యం.పి.ఇ.ఓ, 1 క్లస్టర్ కార్యకర్త (సిఏ), 2 కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (సిఆర్‌పి) మరియు 30 మంది మాస్టర్ రైతులు, సహజ వ్యవసాయంను ప్రోత్సహించడానికి ఒక జట్టుగా పని చేస్తారు.
- ప్రతీ రౌండ్లో రైతు నిపుణులు 21 రోజులు పని చేసి, రైతులకు అవసరమైన ఘన/ ద్రవ జీవామృతం, కషాయాల తయారీ, నాడెప్, శ్రీవరిసాగు పద్ధతులు మొదలైన వాటి గురించి శిక్షణ యిస్తారు.
- డిజిటల్ గ్రీన్ ఫౌండేషన్ సహాయంతో కషాయాల తయారి, భూసార నిర్వహణ, ప్రకృతి వ్యవసాయ రైతుల విజయ గాధలు మొదలైన వీడియోలు చిత్రీకరించి, పీకో ప్రొజెక్టర్ల సాయంతో గ్రామాల్లో ప్రదర్శించడం
- సేంద్రియ క్లస్టర్స్‌లో రైతుమిత్ర మరియు పొదుపు సంఘాల మహిళల ద్వారా, గ్రామ సమాఖ్యలు ఏర్పాటు చేసి రైతుల సామర్థ్యం పెంచి, రైతుల జీవితంలో స్థిరమైన మెరుగుదల సాధించడం. డి.పి.యం.యు (జిల్లా ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) మరియు యస్.పి.యం.యు ( స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్) ద్వారా కార్యక్రమ పర్యవేక్షణ.

## ఆర్థిక వ్యయం

- మొదటి విడతలోని 131 సేంద్రియ వ్యవసాయ క్లస్టర్ల ప్రాజెక్ట్‌కు రూ. 119.24 కోట్లు ఆర్‌కెవివై నందు కేటాయించి అమలు చేయడం జరిగినది.
- 2017-18 సంవత్సరంలో రెండవ విడతలో 268 క్రొత్త క్లస్టర్లలో ఇప్పటివరకు పి.కె.వి.వైలో రూ. 94.24 కోట్లు జడ్.బి.ఎన్.ఎఫ్ అమలు చేయబడుచున్నది.
- 2018-19 సంవత్సరంలో భారత ప్రభుత్వం 6000 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం అవలంబించుటకు అనుమతి యిచ్చినది. నిధులు కేటాయించవలసి ఉన్నది.

## కార్యకలాపాల సారాంశం

- **సామర్థ్యం పెంపుదల:** రిసోర్స్ పర్సన్స్ మరియు రైతు నిపుణుల సామర్థ్యం పెంచుట కార్యక్రమం అభివృద్ధి కోసం సోషల్ క్యాపిటల్ నిర్మించడం. ప్రతీ క్లస్టర్ నుండి 200 ఉత్తమ అభ్యాసకులు మరియు మాస్టర్ ట్రైనర్స్ మరియు 5 సంవత్సరాలలో దాదాపు 60,000 మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ యివ్వటం జరుగును. ఈ మానవ వనరులు కార్యక్రమ పెరుగుదలకు కీలక పాత్ర వహిస్తాయి.
- **ఇన్‌స్టిట్యూషన్ బిల్డింగ్:** 2,00,000 రైతులతో 20,000 పురుష సంఘాల ఏర్పాటు చేయబడును. ప్రతీ గ్రామంలో, 10–30 సంఘాలతో గ్రామ సమాఖ్య ఏర్పాటు చేయబడును. ఈ గ్రామ సమాఖ్యల నుండి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు అవుతుంది.
- **రైతు శిక్షణ / క్లస్టర్ స్థాయిలో ప్రదర్శన క్షేత్రాలు:** ఉత్తమ సాధకుడైన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ఒక నెలలో 23 రోజులు గ్రామం / క్లస్టర్‌లోనే నివాసం ఉంటారు. వీడియోల ప్రదర్శన, ఫార్మర్ ఫీల్డ్ స్కూల్స్, రైతు పుస్తకాలు, పంట వారిగా అనుసరణీయ అంశాలు మరియు పంట కార్డులు, కార్యక్రమ నిర్వహణలో అంతర్గత భాగం.
- **సేంద్రీయ ధృవీకరణ:** ప్రతీ క్లస్లర్‌లో గరిష్ఠంగా 500 మంది రైతులతో, 3 సమావేశాలు ఏర్పాటు చేయబడును. రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెట్ ధర కొరకు ఈ సమావేశాలకు, బాహ్య ధృవీకరణ ఏజెన్సీ ద్వారా 3 ట్రై పార్టీ గ్రోయర్ గ్రూప్ సర్టిఫికేషన్ ఏర్పాటు చేయబడుతుంది.
- **జడ్‌బిఎన్ఎఫ్ ఉత్పాదకాల దుకాణాలు:** రైతులకు అవసరమైన ఘన/ ద్రవ జీవామృతం, పంచగవ్య, అగ్నిఅస్త్రం, బ్రహ్మాస్త్రం, స్రేయర్లు, సరిహద్దు మరియు ఉచ్చు పంటల విత్తనాలు, పసుపు తెలుపు పళ్ళాలు, స్థానిక కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంచుటకు ప్రతి గ్రామంలో ఒక జడ్‌బిఎన్ఎఫ్ ఉత్పాదకాల దుకాణం ఏర్పాటు చేయటం జరిగినది.
- **పశువుల పాక లైనింగ్ మరియు మూత్రం సేకరించు ట్యాంకులు:** పశువుల పాక లైనింగ్ మరియు మూత్రం సేకరణ కోసం ఇప్పటికే మొదటి దశలో ఆవులను యివ్వటం మరియు ఇప్పటికే ఆవులు ఉన్నవారికి పశువుల పాక లైనింగ్ కొరకు ఆర్థిక సహాయం చేయటం జరిగినది.
- **వ్యవసాయ పనిముట్ల దుకాణాలు:** కస్టమ్ హైరింగ్ సెంటర్ (సిహెచ్‌సి) ఏర్పాటుకు ఎన్‌పియం షాపు యజమానికి/ వ్యక్తిగత లబ్ధిదారునికి 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు రైతులకు అందుబాటులో ఉంచుట
- నిరుపేద రైతులకు తక్కువ వ్యవసాయ భూమిలో ఎక్కువ ఆదాయం మరియు వారి కుటుంబ అవసరాల కోసం వివిధ పంటలను ప్రోత్సహించడం జరిగినది.
- **శ్రీసుభాష్ పాలేకర్ శిక్షణా కార్యక్రమం:** రైతుల సాధికారతకు ప్రకృతి వ్యవసాయ విధానాల పైన శ్రీ సుభాష్ పాలేకర్ గారిచే మెగా శిక్షణా కార్యక్రమాలు కాకినాడ, తిరుపతి మరియు గుంటూరులలో దాదాపు 20,000 మంది రైతులకు శిక్షణ ఇచ్చి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌గా తయారు చేయటం జరిగినది.
- **సమాచార మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ:** (ఐసిటి) రైతు డేటాబేస్ కోసం, ఇ-ట్రాకింగ్ ద్వారా జడ్‌బిఎన్ఎఫ్ పద్ధతుల పురోగతి కనిపెట్టగలిగే శక్తి, ధృవీకరణ, కార్యనిర్వాహకుల యొక్క పనితనపు పర్యవేక్షణ, ఇ-మార్కెటింగ్, జియో-మ్యాపింగ్ కొరకు ఒక సమగ్ర ఐసిటి అభివృద్ధి చేయటం జరిగినది.

- ఫెసిలిటేషన్ మద్ధతు: ప్రణాళిక ప్రక్రియ, కార్యాచరణ తయారీ మరియు పర్యవేక్షణ, వివిధ శాఖలు మరియు పథకాల కలయిక సామర్థ్యం పెంపుదల డాక్యుమెంటేషన్‌లో ఎన్‌జిఒలను భాగస్వాములను చేయటమైనది.

## ఫలితాలు

- ప్రకృతి అనుకూల వ్యవసాయం
- సాగుఖర్చులు తగ్గించుట
- నష్టాలను తగ్గించుట
- దిగుబడి పెంచడం
- రైతులకు అధిక ధర కల్పించుట
- భూసార మరియు సూక్ష్మజీవుల నిరంతర అభివృద్ధి
- జీవవైవిధ్యం ప్రోత్సహించుట
- పంటలలో వాతావరణ మార్పులను తట్టుకొను సామార్థ్యాన్ని మెరుగుపరచుట
- వినియోగదారులందరికీ, ఆరోగ్యకరమైన రసాయన రహిత ఆహారం అందించుట
- గ్రామాల్లో ఉపాధి అవకాశం
- రసాయన రహిత ఉత్పత్తులకు ప్రీమియం ధర, మెరుగైన భూమి ఆరోగ్య, వాతావరణ మార్పులను తట్టుకొను శక్తి, వినియోగదారుని ఆరోగ్యం వంటి అదనపు ప్రయోజనాలు కలుగును
- వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువ రోజులు నిలువ ఉంచగలిగే అవకాశం పెంచుట
- సుస్థిర వ్యవసాయం

